# 9వ జాతీయ డిఏడి బ్యాట్‌మింటన్ టోర్నీ షురూ!




మన తెలంగాణ/ బేగంపేట్ : 9వ జాతీయ డిఏడి బ్యాట్‌మింటన్ పోటీలను అడిషనల్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ న్యూ ఢిల్లీ పిఎల్ సుకుల్ సోమవారం సికింద్రాబాద్‌లోని ఆర్ఆర్‌సి ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలను జాతీయ డిఫెన్స్ అకౌంట్స్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు న్యూఢిల్లీ, (డిఏఎస్‌సిబి) ఆధ్వర్యంలో సిడిఏ 25వ తేది వరకూ నాలుగు రోజులపాటు నిర్వహిస్తుంది. దేశంలోని 36 కంట్రోల్ కార్యాలయాల నుంచి మొత్తం 145 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. వీరిలో 106మంది పురుషులు, 39 మంది స్త్రీలు తమ సత్తా చాటనున్నారు. విశిష్ట అతిథి డాక్టర్. ఎమ్. ఆంజనేయులు మాట్లాడుతూ ఆటల మూలంగా దేహదారుఢ్యానికి, ఆరోగ్యానికి ఎంతో దోహద పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సిడిఏ కంట్రో లర్ టి. రాంబాబు, కంట్రోలర్ వై.రాజారెడ్డి, కె. వెంకట్రావ్, ఎం. శ్రీనివాస్, కె. బాలకృష్ణ, డాక్టర్ జె. సిరీష్ చౌతరా, మేజర్ జనరల్ ఎన్. శ్రీనివాస్ రావు, (టిఏఎస్‌ఏ) డిపార్ట్‌మెంట్ అధికారులు, సిబ్బంది ఆటల ప్రారంభోత్స కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Scanned by CamScanner